# కరిగిన కల

## ముప్పాల సుబ్బరామయ్య

"నాకు తెలుసు మీరింకా నిద్ర లేవరని. నేననుకుంటూనే వున్నాను. ఏమండోయ్ మిమ్మల్నే... అబ్బ ఏం నిద్రండి బాబూ ఆఁ లేవారా :.... ఏమిటండీ కుంభకర్ణుడిలా మొన్న మనం ఏమనుకున్నాం...."

కళ్ళు నులుముకున్నాను. ఆమె.. రత్నం నా కళ్ళముందు నిల్చుని నా నిద్ర గురించి మాట్లాడుతూంది. అబ్బ ఎంత తీయగా వుందామె కంఠం. కాస్సేపు పడుకున్నా బావుండేది. ఆమె సుకుమారమైన వ్రేళ్ళతో నన్ను తట్టి లేపుతుంటే ఎంతసేపైనా అలా పడుకోవాలనే అనిపించింది.

"ఏమిటలా చూస్తారు? మన ప్రోగ్రాం?" ఆమె నవ్వుతూ గర్జించేసరికి నేను తేరుకున్నాను. గబుక్కున లేచి ముఖం వాష్ చేసుకుని నిముషంలో టాయిలెట్ అయ్యాను. నా కంగారు చూసి ఆమె నవ్వుతోంది. ముత్యాల్లాంటి పలువరుస మెరుస్తూంది.

మొన్న నేను ఓ సినిమా మాగజైన్ తిరగేస్తూ చూస్తున్నాను. చటుక్కున రూంలో కొచ్చింది రత్నం. ఆమె ఎప్పుడొచ్చినా అలానే వస్తుంది. దూకుడుగా గాలిలా వచ్చినంత వేగంగా మాట్లాడుతుంది. నవ్విస్తుంది. నిజానికి కవ్విస్తూంది.

"ఈ శెలవులు ఎలా గడుస్తాయో బాబూ మహా బోరుగా వుంది. మీరు తోడు దొరకబట్టిగాని లేకపోతే మావూరెళ్ళిపోయేదాన్ని. వచ్చి వారం అయింది. ఎక్కడికీ వెళ్ళలేదు, కనీసం సినిమాకైనా? ఏమిటలా ముంగిలా చూస్తుంటారు. అయ్యో పాపం అనేనా లేకుండాను. పోనీ నేనే పూనుకుని చూపిస్తాను సినిమాకి తీసుకెళతాను అనేమైనా అన్నారా? అంటే ఎక్కడ జేబులా పట్టు పడుతుందో భగవంతుడా డబ్బులు ఖర్చు అనుకుంటున్నారు కదూ?"

నేనేమీ మాట్లాడటల్లేదు. అన్నీ ఆమే మాట్లాడుతోంది. ఆమె అలా మాట్లాడుతుంటే వినాలనే నాకనిపిస్తోంది. కొందరు మాట్లాడుతుంటే వినడంలో వున్న సరదా మాట్లాడడంలో వుండదు కాబోలు!

"నీ కభ్యంతరం లేకపోతే ఎల్లుండి మోర్నింగ్ షో కెళదాం కొంతారం హిందీ పిక్చర్." అన్నాను.

"ఇప్పటికి నోరు పెగిలిందే. ఏం వద్దు లేండి. డబ్బులు దండగ." మూతి ముడిచిందామె. చిత్రం ఏమిటంటే ఇంకా అదనంగా అనిపించింది నాకప్పుడు.

"నీచేత మాట్లాడించాలని నా సరదా; నువ్వు మాట్లాడుతుంటే వినాలనుంటుంది." అన్నాను.

"నాదికోయిల కంఠమా! ఓపాట పాడనా మీరు వినలేరులెండి. సరే నేపోతాను, విజయచిత్ర అక్కడ పెట్టాను. లైబ్రెరీ నుంచి నవలేమైన వుంటే తెచ్చిపెట్టండి వస్తామరి!"

"ఏయ్ ఏమిటూపోవడం!" పిలిచాను.

"ఏం?" ఆగి వెనక్కి చూసింది.

ముల్లు గుచ్చుకున్నప్పుడు శకుంతల అమ్మా అంటూ వెనక్కి చూసినట్లు భలే అందంగా ఫోజు పెట్టింది రత్నం.

"ఏం అంటూంటే మాట్లాడరేం"

"ఓ!" తేరుకున్నాను. "అదే ఎల్లుండి సినిమాకి... వస్తావా?" "తీసుకెళతారా?"

"ఆఁ .... నీ కభ్యంతరం లేకపోతే!

నువ్వు మరోలా అనుకోకపోతే!"

"ఊఁ..." అని వెళ్ళిపోయింది.

ఆ ప్రకారం ఈ రోజు వచ్చేసిందన్నమాట

ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ నడుచుకుంటూ రెండు ఫర్లాంగుల దూరం థియేటర్ దగ్గరకొచ్చాం. నడుస్తున్నంత సేపూ ఏదో హాయిగా ఆమె చెబుతూనేవుంది. వినడంలో వున్న ఆనందం మాట్లాడ్డంలో నాకు లేక మౌనంగా ఊఁ కొడుతున్నాను.

ప్రెండ్స్ ప్రక్కప్రక్క కూర్చొని సినిమా చూస్తుంటే ఆమె వేసే చిలిపి అల్లరికి ఆ చలిపడికి నేను ఏదోలా అయిపోయాను. అది తన్మయం.

అలా చాలా తిరిగాం .... ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే ఆమె నన్ను ప్రేమిస్తుం దనుకుందుకు నిక్కచ్చి సాక్ష్యాలవి.

అసలు నెల క్రితం అనుకుంటాను సరిగ్గా మధ్యాహ్నం ఎండ మండి తీవ్రంగా వుంటే ఎక్కడికీ వెళ్ళకుండా రూములో నే కూర్చుని ఏదో పత్రిక తిరగేస్తున్నాను. ఇంతలో ఎదురింటి అమ్మాయి ముందు రిక్షా ఆగింది. చీర లాంటిది కనిపిస్తే ఆడవాళ్ళైనారాఅని తొంగి చూశాను. ఒక అమ్మాయి దిగింది.

అందమైన ముఖం గుండ్రని పెద్ద కళ్ళు చక్కగా నొక్కు నొక్కుల జుట్టు తల చెదరి వుందేమో ముద్దుగా వుంది. పైగా చెమట్లతో బ్లౌజు తడి వుండటంతో చక్కటి ఛాయ ఎండ వేడికి కాసింత నల్లబడ్డంతో అదేంటో గాని ఇంకా బాగుంది. పావలా కొంచం చిన్నాడితో దెబ్బలాడుతూ ఆదే పని ఆమెనే చూస్తున్న నన్ను చూసింది. వెంటనే సభ్యత కోసం నా ముఖం తిప్పుకున్నాను. ఏమను కుందో ఏమో మరి రిక్షా వాడి ముఖాన పావలా కొట్టి గిరుక్కున ఇంట్లోకి పోయింది.

నాలుగు రోజులు గడిచాయి. అప్పుడప్పుడు ఆ సౌందర్యఖనిని అరకొర చూస్తూనే ఉన్నాను. రోజులు కొడుతున్నాను.

ఓ రోజు ఆ యింటి చిన్నపాప ఏడెనిమిదేళ్ళుంటాయి వచ్చింది.

"మా అక్క చదువుకుంటూ కేమైనా పుస్తకాలుంటే ఇమ్మంది."

"నా దగ్గరున్నాయని ఎవరు చెప్పారూ." అన్నాను.

"మీరు రోజూ చదువుతుంటారుగా" అందా పాప

"నేను చదువుతానని నీకెవరు చెప్పారు"

"మా అక్క చూసింది."

నేనేం చేస్తుంటానో, అన్నీ ఆమె చూస్తోందన్నమాట

"ఏం పుస్తకాలు కావాలి."

"కథలు ...సినిమా పుస్తకాలు"

"మీ అక్క పేరు ...." పుస్తకాలిస్తూ అడిగాను.

"రత్నకుమారి." అనిచెప్పి పుస్తకాలు తీసుకుపోయిందా పాప.

ఈపద్ధతి రోజూ అలవాటయ్యింది, మరో నాలుగ్రోజులు గడిచేసరికి ఆ అమ్మాయి .... రత్నం స్వయంగా నారూముకొచ్చేసింది.

"మీపుస్తకాలు" అంటూ అందించింది.

"పాపలేదా!" సభ్యతకోసం అన్నాను.

"ఈరోజు తిక్కగావుంది. వెళ్ళనని మారాం చేస్తూంటే ..."

"రండి...కూర్చోండి."

సోషల్‌గావచ్చి రూంలో కూర్చుంది. కొద్దిసేపు నవలలు పిచ్చాపాటీ అయింది. ఆ మాటల్లోతేలింది. ఆమె ఓ యస్ సి. ఫైనల్ వ్రాసివచ్చిందని నేను నా లెక్చరర్ పోస్టుగురించి గొప్పగా చెప్పుకున్నాను. తెలియని నాల్గురోజులు గడుపుదామని

బాబాయ గారింటి కొచ్చానన్నది. ఆ మర్నాటి నుంచీ తనే స్వయంగా పుస్తకాలు తీసుకొస్తుండేది. పదిరోజులు గడిచాక ఇద్దరి మధ్యా చనువు పెరిగిపోయింది. గంటలతరబడి రూములో కూర్చుని ఏదో టాపిక్ మీద వాదించేది. ఓ సారి పెళ్ళి గురించి మాటాస్తే ప్రేమించి పెళ్ళిచేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం అంది.

క్రమేపీ ఆమెను పరిశీలించడం మొదలెట్టాను. ఆమెచూపే ఆ చనువు ప్రత్యేకదృష్టి నిజంగా ఆమె నన్ను ప్రేమిస్తున్నదే అనుకుంటాను సందేహం లేదు!

ఆమెతో నా మనస్సు చెప్పుకోడానికి కొంచెం సిగ్గుపడ్డాను. అందుకే రెండు మూడుసార్లు తా లెటర్లు లాంటివి వ్రాసి యిచ్చాను పాపద్వారా. ఆమె నుంచి ఎలాంటి అభ్యంతరం రాకపోవడంతో నా అభిప్రాయం స్థిరపరచుకున్నాను. ఇంత మంచి, అందమైన హుషారైన అమ్మాయి నాకు స్నేహంగా దొరికి ఆమె ప్రేయసి కావడం నిజంగా నా అదృష్టం.

ఇంతలో శలవలయిపోయాయి. ఇంటికి వెళ్ళి మళ్ళా వస్తానని, ఇక్కడే యూనివర్శిటీలో చేరి, ఎమ్. ఎస్. సి చదువుతానని చెప్పి తన ఎడ్రస్ నోస్తు నా ఎడ్రస్ తను తీసుకున్నది.

తప్పకుండా ఉత్తరాలు వ్రాయమని మరీ మరీ చెప్పి స్వయంగా ట్రెయినెక్కించాను.

ఇరవై రోజులు గడిచాయ్. ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఉత్తరం వచ్చేసింది. కవరు ఓపెన్ చేసాను. ఆశ్చర్యం, బాధా.... వెడ్డింగ్ కార్డు దానికి ఓ చిన్న లెటర్ పిన్ చేసి వుంది.

డియర్ ఫ్రెండ్,

ఈ ఫాషన్ ప్రపంచంలో అమ్మాయి పరిచయం కావాలనుకోవడం ఒక గొప్ప నాగరికత! ఆ తర్వాత దాన్ని ప్రేమగా ఊహించుకోవడం సభ్యత! మీరు అదే వీధిలో నడుస్తున్నందుకు చింతిస్తున్నాను. మనిషిని తీర్చదిద్దగలిగే ఒక లెక్చరర్‌గా మీ

## ద్రవ్యం, విరుద్ధ ద్రవ్యం

— వసంతరావు వేంకటరావు

ద్రవ్యం విరుద్ధ ద్రవ్యం
దగ్గరకొస్తే తలపడి
తక్షణం నాశనమయి
ద్రవ్యమంతా శక్తి అయిపోతుంది.
విరుద్ధ ద్రవ్యమంటే ఏమిటి?
విరుద్ధ ప్రోటాన్ చుట్టూ
విరుద్ధ ఎలెక్ట్రాన్ తిరుగుతే
విరుద్ధ హైడ్రోజన్ జనిస్తుంది.
విరుద్ధ మూలకాలతో
విరుద్ధ విశ్వం నిండి వుంది:
విశ్వంతోబాటు విరుద్ధ
విశ్వంకూడా వుండక తప్పదు.
శక్తి ద్రవ్యంగా రూపాంతరమైతే
ముక్తసరిగా ఉత్పన్నమయ్యేవి
ఎలెక్ట్రాన్ పాజిట్రాన్‌ల జంట
ఎలెక్ట్రాన్‌లే కాని పాజిట్రాన్‌లు
ఎక్కడా కనిపించవు!
మన ప్రాంతంలో ఎలెక్ట్రాన్లు
సామాన్య ద్రవ్యాలకి కారణమైతే
మరో ప్రాంతంలో పాజిట్రాన్లు
విరుద్ధద్రవ్యాలకికారణమౌతున్నాయి!
విశ్వంలో రెండూ వుండాలి!

కిది మంచిది కాదని నా భావన. ఒకప్పుడు ప్రేమంటే చాలా గొప్పది. ఇప్పుడు ఆ పదానికి వీసమెత్తు విలువ లేదు. ఫాస్ట్ ఏజ్ ఫాస్ట్ మీలో ఒకమంచి ఫ్రెండ్‌ని చూసాను. ఆ భావన అలానే వుంచండి. నా పెళ్ళికి తప్పక వస్తారని ఆశిస్తూ.

రత్నం.

"పూర్ ఫెలో సీతాపతీ" నా మనసు మూలిగింది!

★